క్లుప్తంగా

అంకాలమ్మకు మంగళసూత్రం బహూకరణ



ఆలయ చైర్మన్‌కు మంగళసూత్రాలు అందజేస్తున్న దాతలు

పీలేరు : స్థానిక ప్రభుత్వాస్పత్రి ఆవరణలో వెలసిన శ్రీ రౌద్రాల అంకాలమ్మకు దాతలు మంగళసూత్రం బహుకరించారు. పీలేరు పట్టణానికి చెందిన స్వర్ణ ఎంటర్‌ప్రైజెస్ అధినేత చవల లక్ష్మీనరసింహశెట్టి కుటుంబ సభ్యులు గురువారం రెండు మంగళసూత్రాలు అందజేశారు. ఆలయ చైర్మన్ మాదవరం భాస్కర్ రెడ్డి స్వీకరించారు.

సబ్‌స్టేషన్‌లో ఆయుధపూజ

రామసముద్రం: రామసముద్రం – చెంబకూరు ,కుదురుచీమనపల్లె తదితర సబ్‌స్టేషన్లలో గురువారం ఏఈ మస్తాన్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ ఆవరణలో అమ్మవారికి ఏఈ , సిబ్బంది వేదపండితులచే శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సబ్‌స్టేషన్‌లో ఆయుధపూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఏఈతో పాటు సిబ్బంది రాజగోపాల్‌రెడ్డి, మురళి, సురేష్‌కుమార్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, సురేష్‌కుమార్‌స్వామి, భాస్కర్ పాల్గొన్నారు.

సాధికార యాత్రను విజయవంతం చేయండి



సర్పంచ్‌లు, ఎంపీటీసీల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

పెద్దమండ్యం: నియోజకవర్గంలోని పెద్దతిప్పసముద్రం, ములకలచెరువు మండలాలలో శుక్రవారం జరిగే సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలని ఎంపీపీ పూర్ణచంద్రిక పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండలంలోని గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

మండలంలోని ప్రతి గ్రామం నుంచి కార్యక్రమానికి తరలిరావాలని ఆమె కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జగన్ చేసిన మేలును గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిసి అధ్యక్షుడు గుర్రం రమేష్, వైస్ ఎంపీపీ శారదమ్మ, పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామక్రిష్ణ, మండల కన్వీ నర్ చాంద్‌బాషా, జెఎస్‌వి కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, సర్పంచ్‌లు మొలక బయ్యారెడ్డి, సోదనపల్లె భాషా, కంటి విశ్వనాథరెడ్డి, పద్మావతమ్మ, పీరాన్‌బి, ఎంపీటీసీ సభ్యులు మంచూరి జయరాం, బోడిమాని గీత, నాయకులు కేశవ, తిరుపాల్ నాయక్, గుర్రం చంద్ర పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభకు తరలిరండి

బి.కొత్తకోట: హైదరాబాద్‌లో ఈనెల 11న జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు మాదిగలు పెద్దసంఖ్యలో తరలిరావాలని మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దుమ్ము చిన్నా పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద సభ పోస్టర్లను ఆవిష్కరించారు. భవానీ వెంకటేష్, చౌడప్ప, రఘు, రవి, వెంకటరమణ, శ్రీనివాసులు, నరసింహులు పాల్గొన్నారు.

నేడు నడిమిచెర్లలో గడపగడపకు మన ప్రభుత్వం

కలకడ :మండలంలోని నడిమిచెర్ల పంచాయతీలో శుక్రవారం ఉదయం నుంచి గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం కొనసాగుతుందని కన్వీనర్ కమలాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం 6గంటలనుంచి నడిమిచెర్ల పంచాయతీ కొత్తపల్లె, మాదినేనిపాళ్యెం, నడిమిచెర్ల గ్రామాలలో పీలేరు ఎమ్మెల్యే చింతల. రామచంద్రారెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీసభ్యులు అన్నిశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని వివరించారు.

నేడు డయల్ యువర్ డీఎం

మదనపల్లె సిటీ: ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలు పరిష్కారం కోసం కాల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్టీసీ-1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10.30 నుంచి 11 గంట వరకు కాల్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు తమ సమస్యలు, పలు సూచనల కోసం 9959225676 కు ఫోన్ చేయాలని కోరారు.

డిపో అభివృద్ధికి కృషి చేయాలి

డిపోను లాభాల బాట పట్టించాలని డీఎం వెంకటరమణారెడ్డి తెలిపారు. డిపో కార్యాలయంలో ఆదర్శ ఉద్యోగుల అభినంద సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ విభాగంలో బి.వి.నాయక్, మెయింటెనెన్స్ విభాగంలో కృష్ణప్ప, మూర్తి, ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లు రఫీ, ఎస్.జడ్.బాబు, ఈపీకె అధికంగా తెచ్చిన జెఆర్‌సి రెడ్డి, పి.వి.బయ్యారెడ్డి, రవణమ్మలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

సంక్షేమం..అభివృద్ధిని వివరించేందుకే

వై ఏపీ నీడ్స్ జగన్

మదనపల్లె : వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నాలుగన్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో జరిగిన సంక్షేమ, సమగ్రాభివృద్ధిని ప్రజలకు వివరించేందుకే ప్రతి గడపకు ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. గురువారం పట్టణంలోని 1వవార్డు అమ్మచెరువుమిట్ట, మండలంలోని కొత్తవారిపల్లె సచివాలయాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి వివిధ పథకాల రూపంలో ప్రజలకు అందించిన లబ్ధిపై గణాంకాలతో కూడిన డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం చౌడేశ్వరిసర్కిల్ రింగ్‌రోడ్డులో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ ప్రజల సమక్షంలో గర్వంగా తలెత్తుకుని చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమాన్ని చెప్పుకునే సత్తా ఉన్న పార్టీ వైఎస్సార్ సీపీనే అన్నారు. ప్రజలకు జగనన్న నాలుగన్నరేళ్ల పాలనలో ఏం చేశాడనేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయాల్లో గణాంకాలతో సహా ఆధారాలున్నాయన్నారు. గత ప్రభుత్వాల్లో ప్రజలకు మీరు ఏ లబ్ధి చేకూర్చారనేందుకు మీ వద్ద ఏ ఆధారాలున్నాయని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. ఎన్నికలు వస్తున్నందున ప్రజలపై ఎక్కడ లేని ప్రేమను ఒలకబోస్తూ...అలవిగాని హామీలను గుప్పిస్తూ..మరోసారి మోసగించేందుకు బాబు, దత్తపుత్రుడు పవన్ వస్తున్నారన్నారు. వారు చెప్పే తప్పుడు మాటలను నమ్మవద్దని, కళ్లముందు కనిపిస్తున్న అభివృద్ధిని, ప్రతి ఇంటికీ అందిన సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలన్నారు.1వవార్డు కౌన్సిలర్ మేస్త్రీశ్రీనివాసులు అభివృద్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి, కమిషనర్ కే.ప్రమీల, కౌన్సిలర్లు ఆర్.వి.శివారెడ్డి, డిష్‌రామకృష్ణారెడ్డి, ఎస్వీ.రమణ, రామిశెట్టిశివయ్య, ఈశ్వర్‌నాయక్, వైఎస్సార్ సీపీ నాయకులు గుండ్లూరురఫీ, షరీఫ్, రాయల్‌రవీంద్ర, చరణ్,



ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే బ్రోచర్స్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా తదితరులు



రామసముద్రంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



పీలేరు: వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

విసుతాభాయి, ఎల్‌బీసీ.సుధాకర్, జేసీఎస్ కన్వీనర్ మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో జగనన్న ఆదర్శం

రామసముద్రం: రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాల అమలులో సీఎం వైఎస్.జగన్ దేశానికే ఆదర్శమని ఎంపీపీ కుసుమకుమారి , జెడ్పీటీసీ సిహెచ్ రామచంద్రారెడ్డి , వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు భాస్కర్‌గౌడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు కృష్ణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, వైస్‌ఎంపీపీ రమణారెడ్డి, మండల కన్వీనర్ నంద తెలిపారు. రామసముద్రంలో జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించి , వైఎస్సార్‌సీపీ పథకాల జాబితాను బోర్డుపై ప్రచురించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్‌లో జెండా ఆవిష్కరించారు. నాయకులు గెవన్న, సర్పంచ్‌లు రెడ్డెప్పనాయుడు, ఉదయ్‌శంకర్‌రెడ్డి, చరణ్, ఉప సర్పంచ్ మస్తాన్, తిప్పరాజు, హరినాథ్, విశ్వనాథ్‌రెడ్డి, బీసీసెల్ అధ్యక్షులు తిమయ్య, రాధరెడ్డి, సర్దార్‌బాషా, భా స్కర్, కృష్ణప్ప, శివ, సుభాష్, వీరగౌడు, పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలాడాలి

పీలేరు: ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలాడాలని జెడ్పీ కో–ఆప్టెడ్ సభ్యుడు షఫీ అన్నారు. గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం మిట్టన వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గూర్చి ప్రతి పౌరుడికి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బోడుమల్లువారిపల్లెలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించారు. గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ ఆనంద్, వైఎస్సార్‌సీపీ రాయలసీమ జిల్లాల మహిళా కోఆర్డినేటర్ మహిత పాల్గొన్నారు.

సుపరిపాలన జగనన్నతోనే సాధ్యం

– ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం: రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి, సుపరిపాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని విఠలం, కూరపర్తిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలని, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి, డిజిటల్ బోర్డును ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నాలుగున్నర ఏళ్లలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా, మేనిఫెస్టోలో ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. చంద్రబాబు హయాంలో కేవలం 34108 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో 4.93 లక్షల ఉద్యోగాలు ఇచ్చారన్నారు. విద్య, వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని, ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్యను అందుబాటులోకి తెచ్చారన్నారు.ఎంపిడివో షబ్బీర్ అహ్మద్, వైస్ ఎంపిపి వెంకట్రమణ, సర్పంచ్ భాస్కర్, నాయకులు నీళ్లభాస్కర్, అబ్దుల్ కలీమ్, రాయుడు, సురేష్ రెడ్డి, కేశవరెడ్డి, ఆనంద, మోహన్‌రెడ్డి, చికెన్‌మస్తాన్, సైఫుల్లా, రఘు, రవీంద్రారెడ్డి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చింతల

చట్టాలపై అవగాహన అవసరం

పీలేరురూరల్ : విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి ఎస్. గాయత్రి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జి మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల మహిళలకు అనేక విధాల గ్రామ స్థాయి వరకు ఉచిత న్యాయసేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చదువురాని వారికి కూడా చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించాలని సూచించారు. వచ్చే నెల 9న జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని తెలిపారు. న్యాయవాదులు తెనాలి రామసుబ్రమణ్యం, షౌకత్‌అలీ, హెచ్‌ఎం నటరాజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

వాల్మీకిపురం: సమాజంలో పౌరులు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని వాల్మీకిపురం జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆనంద్ కుమార్ తెలిపారు. గురువారం న్యాయసేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించి, ప్రజలకు, కక్షిదారులకు న్యాయసేవలపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం సావిత్రి, ఉపాధ్యాయులు రవీంద్రరెడ్డి, ఆర్‌వి రమణ, అమరనాథ రెడ్డి, నాగరాజ, కల్పలత, న్యాయసేవాధికార సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్‌జడ్జి గాయత్రి

బాల్య వివాహాలు అరికడదాం

పీలేరు : సమిష్టి కృషితో బాల్య వివాహాలు అరికడదామని తహశీల్దార్ ధనుంజయలు, ఎంపీడీవో డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాల్యవివాహాల నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలతో మానసిక, ఆర్థిక, ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. శిశు, తల్లి మరణాలు సంభవిస్తాయన్నారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలని సూచించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు చేయడానికి ప్రయత్నిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1098, 112కు సమాచారం ఇవ్వాలని కోరారు. సీడీపీవో రాజమ్మ, ఎంఈవో పద్మావతి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు షఫీ, డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఉమా, స్వర్ణ, స్వరూప, ఏపీవో లక్ష్మణ్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు

ఏకగ్రీవంగా యూటీఎఫ్ మండల కార్యవర్గం

కేవీపల్లె : యూటీఎఫ్ కేవీపల్లె మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ శాఖ జిల్లా ట్రెజరర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల గౌరవాధ్యక్షులుగా విజయకుమార్‌రెడ్డి, అధ్యక్షులుగా ఎం. వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా అనిరుద్రయ్య, ఉపాధ్యక్షులుగా పీరయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు శివారెడ్డి, నాయకులు రాధాకృష్ణ, అక్రమ్‌బాషా, ఈశ్వర్ మహేంద్ర, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎం. వెంకటరమణ
అధ్యక్షుడు



అనిరుద్రయ్య
ప్రధాన కార్యదర్శి

కార్పెంటర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

పీలేరు రూరల్ : పీలేరు కార్పెంటర్స్ యూనియన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం స్థానిక ఫిరోజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్పెంటర్ల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రెడ్డిబాబు, కార్యదర్శిగా అంబికాపతి ఆచారి, కోశాధికారిగా శంకరాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా కమల్‌బాషా, ఉప కోశాధికారి హరిబాబు, ఉప కార్యదర్శిగా మోదీన్‌బాషాను ఎన్నుకున్నారు.



కార్పెంటర్ల యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి రెడ్డిబాబు, అంబికాపతి, శంకరాచారి

గడప గడపకు సంక్షేమం

మదనపల్లె : మదనపల్లె మండలం సీటీఎం–1 పంచాయతీలో గురువారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభమైంది. సర్పంచ్ ఆనందపార్థసారథి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషాకు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలుకరించారు. వైఎస్సార్ సీపీ నాలుగన్నరేళ్ల పాలనలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించారు. జగనన్న ప్రభుత్వంలో ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరిస్తూ... ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ముద్రించిన బుక్‌లెట్స్‌ను అందించారు. స్థానిక సమస్యలపై తెలుసుకుని, చిన్నచిన్నవాటిని అక్కడికక్కడే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగుచంద్ర, మండలకన్వీనర్ దండు కరుణాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పోతబోలునాగరాజ, ఆర్‌బీకే చైర్మన్ శివారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ పోగాకువీరప్రతాప్, నాయకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

14 నుంచి వై ఏపీ నీడ్స్ జగన్

తంబళ్లపల్లె: మండలంలో ఈనెల 14 నుంచి 23వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌కు సీఎంగా జగన్ ఎందుకు కావాలి? (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో సురేంద్రనాథ్ గురువారం విలేకరులకు తెలిపారు. 14వ తేదీ బాలిరెడ్డిగారిపల్లె, 15న ఎద్దులవారిపల్లె, 16న గోపిదిన్నె, 17న గుండ్లపల్లె, 20న కన్నెమడుగు, 21 కోసువారిపల్లె, 22 కోటకొండ, 23 కొటాల గ్రామ సచివాలయాల పరిధిలో కార్యక్రమం జరుగుతుందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయ ఉద్యోగులు, గృహసారథులు పాల్గొంటారన్నారు.

ఉర్దూ సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన ఇక్బాల్



పిల్లలతో ప్రధానోపాధ్యాయులు సలీమ్ ఖాన్

వాల్మీకిపురం: భారత ఉపఖండ సాహితీ చరిత్రలో ఉర్దూ పార్శీ సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన అతి కొద్ది మంది కవుల్లో అల్లామా డాక్టర్ మహమ్మద్ ఇక్బాల్ ప్రథములు అని మండలంలోని చింతపర్తి ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీమ్ ఖాన్ అన్నారు. గురువారం మహమ్మద్ ఇక్బాల్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని చింతపర్తి ఉర్దూ ప్రభుత్వ పాఠశాలలో ఇక్బాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో రిజ్వానా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా టపాసులు విక్రయించరాదు

నిమ్మనపల్లె : దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా(టపాసులు) అనుమతి లేకుండా విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. గురువారం ఎస్ఐ రామకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా టపాసుల విక్రయాలకు, దుకాణాల నిర్వహణకు యజమానులు అన్నిరకాల అనుమతులు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. అధికారులు సూచించిన ప్రదేశంలో మాత్రమే దుకాణాలను ఏర్పాటుచేసుకోవాలన్నారు. టపాసుల విక్రయదుకాణాల వద్ద అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు.

న్యాయసేవలను ఉచితంగా పొందవచ్చు

రాయచోటి టౌన్ : ఎలాంటి ఖర్చు లేకుండా న్యాయసేవలను ఉచితంగా పొందవచ్చునని రాయచోటి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ డాక్టర్ శారద జైల్లో శిక్ష అనుభవిస్తున్న నిందితులకు తెలిపారు. గురువారం జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా రాయచోటి సబ్ జైల్లో నిందితులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

తల్లిదండ్రుల చేతిలో పిల్లల భవిష్యత్తు

మదనపల్లె సిటీ: పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణమూర్తి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ పిల్లలకు కాలేజీకి సక్రమంగా పంపాలన్నారు. సెల్‌ఫోన్‌కు బానిసలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీనియర్ అధ్యాపకులు శివపార్వతి, ఎన్ఎస్ఎస్ పీఓ సేగు రెడ్డప్పరెడ్డి, పివి.రమణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

ఉపాధి పనుల్లో నిధుల దుర్వినియోగం

పెద్దతిప్పసముద్రం: మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో రూ.37,369ల నిధులు దుర్వినియోగమైనట్లు బహిరంగ విచారణలో తేలిందని ఉపాధి హామీ జిల్లా ప్రొసీడింగ్ అధికారి ప్రతాప్ వెల్లడించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో గత ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఈ ఏడాది మార్చి నెలాఖరు వరకు మండలంలో 1,787 పనులకు సంబంధించి రూ.6.94, 41,158ల నిధులను ఖర్చు చేశారు.ఈ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించిన అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేసారు. ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్న, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యుడు కేవీ రమణ ఆధ్వర్యంలో అధికారులు నిధుల దుర్వినియోగంను బహిర్గతం చేశారు. జరిగిన పనుల్లో రూ.37, 369ల నిధులు దుర్వినియోగం కాగా వాటిని రికవరీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా విజిలెన్స్ అధికారి ప్రకాష్, అంబూడ్స్‌మెన్ శివప్రసాద్, క్లస్టర్ ఏపీడీ మధుబాబు, ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, ఏపీవో తిరుపాలప్ప తదితరులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న డ్వామా జిల్లా అధికారులు

పోస్టర్ల ఆవిష్కరణ

రామసముద్రం: మహాజననేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణమాదిగ ఆదేశానుసారం ఎంఆర్‌పీఎస్ మండల గౌరవ అధ్యక్షుడు అయ్యప్ప, అధ్యక్షుడు రాజేష్ ఆధ్వర్యంలో రామసముద్రంలో మాదిగల విశ్వరూప మహాసభ పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్దతకై నవంబర్ 11న హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్యఅతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు విశ్వనాథ్, ఏంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు సుబ్బు, ప్రచార కార్యదర్శి వాసు, ప్రధాన కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

కలకడ : మంచినీరు, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల.రామచంద్రారెడ్డి ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా గురువారం మండలంలోని నడిమిచెర్ల పంచాయతీ అగ్రహారం, వడ్డిపల్లె పంచాయతీలలో గడపగడప సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించారు. అగ్రహారంలో కుళాయినీరు అందడం లేదని మహిళలు తెలియజేయగా ప్రతి కుటుంబానికి మంచినీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎఈ సురేంద్రను ఆదేశించారు. హరిజనవాడలో స్కీం బోర్ కు సర్వీసు అందించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుకు గురై ఏడాది అయినా అభివృద్ధి చేయలేదని ఆవేదన వ్యక్తం చేయగా విద్యుత్‌శాఖ సిబ్బందిపై మండిపడ్డారు. డీఈ మునిచంద్రకు సమాచారం అందించి ఒక్క రోజులో విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంపీపీ శ్రీదేవి,సర్పంచ్ నల్లమ్మ, నరసింహారెడ్డి,ఎంపీటీసీ సభ్యులు క్రిష్ణారెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజ్, కోన సర్పంచ్ జిల్లా.రాజగోపాల్ రెడ్డి, వైఎస్సార్‌సీపీనాయకులు పాల్గొన్నారు.




అగ్రహారంలో సంక్షేమ పథకాలను తెలియజేసి, సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల


ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసిన నేతలు

వాల్మీకిపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి రాయచోటిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు పుష్పగుచ్ఛం అందించి, దుశ్శాలువతో సన్మానించారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ సమస్యలను ఆయనకు విన్నవించారు.

కలికిరి: రాయచోటి పర్యటనకు విచ్చేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలికిరి చెందిన రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ నల్లారి తిమ్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నల్లారి శ్రీకర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ ఆఘామొహిద్దీన్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా వారు సీఎంకు పుష్పగుచ్ఛం అందచేసి సన్మానించారు.



సీఎం జగన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే చింతల



సీఎంను సన్మానిస్తున్న మైనార్టీ కమిషన్ చైర్మన్ ఇక్బాల్